సాగుకు సహకారి.. ఉపకారి

- ఆర్బీకేలతో రైతన్నలకు మేలు
- విత్తు నుంచి విక్రయం వరకూ భరోసా
- ఎరువులు, పురుగు మందులు, విత్తనాల పంపిణీ



నరసాపురంలో రైతు భరోసా కేంద్రం

మధురపూడి: ఒకప్పుడు రైతన్నల కష్టాలు ఎవరికీ పట్టేవి కావు.. సాగు దండగ అనే రోజులను గత టీడీపీ ప్రభుత్వం తెచ్చింది.. అలాంటి రోజులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చరమగీతం పాడింది.. సాగులో సరికొత్త ఒరవడి తీసుకు వచ్చింది.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తుండడంతో వ్యవసాయం పండగలా మారింది. రైతన్నల కోసం ప్రతి సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు చరిత్రలో సువర్ణ అధ్యాయాన్ని లిఖించాయి. విత్తు నుంచి విక్రయం వరకూ రైతన్నలకు భరోసాగా నిలుస్తున్నాయి. నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులతో పాటు రైతులకు కావాల్సిన అన్ని సేవలూ ఇక్కడి నుంచే అందుతున్నాయి. కోరుకొండ మండలంలో 22 గ్రామాలున్నాయి. ఆయా గ్రామాల్లో సుమారు 24 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటయ్యాయి. మొత్తం 19,144 మంది రైతులు ఉండగా 14,939 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. ఉద్యాన శాఖ పరిధిలో 2,300 మంది రైతులు 8,603 ఎకరాల విస్తీర్ణంలో పండ్ల తోటలను పెంచుతున్నారు. మెట్ట ప్రాంతం కావడంతో ఖరీఫ్‌లో ఆత్మరక్షిత సాగు జరుగుతోంది. ఇందులో వరి రకాలు ఎంటీయూ 1,318, ఎంటీయూ 1,064, బీపీటీ 5,204, పీఎల్ఏ 1,100 సాగు చేస్తున్నారు. ఇందులో ఎంటీయూ 1,318 ఎక్కువ విస్తీర్ణంలో సాగు జరుగుతోంది. వీరందరికీ రైతు భరోసా కేంద్రాలు అన్ని విధాలా భరోసా ఇస్తున్నాయి. సాగులో యాజమాన్య పద్ధతులు వివరించడంతో పాటు పంటలను తెగుళ్ల నుంచి రక్షించే దుకు తగిన సలహాలను ఇక్కడి అధికారులు అందిస్తున్నారు. మండలంలో ఉన్న 24 ఆర్‌బీకేల ద్వారా రైతన్నలకు సిబ్బంది నాణ్యమైన విత్తనం అందించడంతో పాటు పంట ఉత్పత్తుల విక్రయం చే వరకూ చేదోడు వాదోడుగా ఉంటున్నారు. రైతులు సాగు చేస్తున్న భూమి విస్తీర్ణం, ఆ భూమి స్వభావం, ఏ రకమైన పంటలు వేయాలనే సూచనలూ అందిస్తున్నారు. తద్వారా వ్యవసాయం పండగలా మారింది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు రాష్ట్రంలోని ఆర్‌బీకేలు ఆదర్శంగా నిలుస్తున్నాయి.

కియోస్కేలు కీలకం

రైతు భరోసా కేంద్రంలో కియోస్క్ అనే మెషీన్ నమోదు ప్రక్రియలో రైతులకు సహకారిగా ఉంటుంది. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను, ఈ– క్రాప్ బుకింగ్‌ను దీనిద్వారా చేసుకోవచ్చు. అంతేకాకుండా అనేక సేవలు పొందవచ్చు. ఈ సేవలపై పుడమి పుత్రులు పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

అన్నదాతలకు ఆదరువు



రైతు భరోసా కేంద్రాలు అన్నదాతకు ఆదరువుగా నిలుస్తున్నాయి. కోరుకొండ మండలంలో 21,444 మంది రైతులు ఉన్నారు. వీరికి సలహాలు, సూచనలతో పాటు, నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అందిస్తున్నాం. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి. తద్వారా సాగులో మంచి దిగుబడులు, లాభాలు పొందాలి.

– బీజే మల్లికార్జునరావు, ఏడీ, కోరుకొండ

సాగు లాభదాయకం



గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా వ్యవసాయం నష్టాల ఊబిలోకి వెళ్లింది. రైతన్నలు అప్పులతో ఆత్మహత్యలకు పాల్పడేవారు. నేడు సాగు పండుగలా మారింది. రైతులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ద్వారా భరోసా వచ్చింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్షపాతిగా ఉండి ఆర్‌బీకేలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయి.

– శివవరపు పోతురాజు, రైతు, గాదాల

సీఎం జగన్‌తోనే సంక్షేమ వసంతం

- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- కణుపూరులో గడప గడపకూ..



కణుపూరులో పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

మధురపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదల ఇంటికి సంక్షేమ వసంతం వచ్చిందని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. కోరుకొండ మండలం కణుపూరు గ్రామంలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత బ్రహ్మరాంబికా సమేత మల్లేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. తర్వాత గ్రామ ప్రధాన కూడలిలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాలకు వెలుగులు వచ్చాయన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. పథకాలు సక్రమంగా అందించేందుకు, ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కణుపూరు గ్రామాభివృద్ధికి రూ.5.20 కోట్ల నిధులు కేటాయించినట్టు తెలిపారు. నరసాపురంలో నట్ ప్లేస్ నిర్మాణంతో విద్యుత్ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఎస్సీ, బీసీ పేటల్లోని సుమారు 300 ఇళ్లను ఆయన సందర్శించారు. జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అడపా వెంకట్రావు, కోఆప్షన్ గణేశుల పాసి, ఎంపీటీసీ దొడ్డి జయలక్ష్మి, పార్టీ నాయకులు కళ్యాణం చిట్టిబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమ పథకాలే లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- జి.మామిడాడలో గడప గడపకూ మన ప్రభుత్వం



జి.మామిడాడలో పథకాల లబ్ధి వివరాలను అందజేస్తున్న ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

పెదపూడి: గడప గడపకూ సంక్షేమ పథకాలను అందించడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. జి.మామిడాడ గ్రామంలో శనివారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గతేడాది కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా పెదపూడి మండలాన్ని కాకినాడ జిల్లాలో కలపడానికి విశేష కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డికి తామంతా జీవితాంతం రుణపడి ఉంటామని ప్రజలు చెప్పారు. గ్రామ ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని తెలియజేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అమ్మ ఒడి, సామాజిక పింఛన్, రైతు భరోసా, విద్యా దీవెన, వైఎస్సార్ ఆసరా, వంట గ్యాస్ పరిహారం తదితర పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ తీసుకొచ్చిన గ్రామ వలంటీర్లు, సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ పథకాలు ప్రజల ఇంటి ముంగిటకే అందుతున్నాయన్నారు. వలంటీర్లు సైనికుల్లా పనిచేస్తూ సేవలందిస్తున్నారని కొనియాడారు. దీంతో ఏ గడపకు వెళ్లినా ప్రజలు ముఖ్యమంత్రి జగన్‌ను ఆశీర్వదిస్తున్నారని మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా తులసి, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, సర్పంచ్ లంక మున్ని, వైస్ ఎంపీపీ ద్వారంపూడి పద్మారెడ్డి, కడిమి శ్రీనివాస్, కర్రి రామారెడ్డి, నల్లమిల్లి వీరబాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సత్తి భగవాన్‌రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ద్వారంపూడి వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల కోసం పార్లమెంట్‌లో మాట్లాడతా..



సదస్సులో మాట్లాడుతున్న ఎంపీ మార్గాని భరత్‌రామ్

- ఎంపీ మార్గాని భరత్‌రామ్
- నన్నయలో ఏపీ ఏఎస్‌ఎల్‌పీఏ సదస్సు ప్రారంభం

రాజానగరం: దివ్యాంగుల కోసం 2016లో రూపొందించిన చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసే విధంగా పార్లమెంట్‌లో మాట్లాడతానని ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాన్ఫరెన్స్ హాలులో ఆంధ్రప్రదేశ్ ఆడియాలజిస్టు అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పేథాలజిస్టు అసోసియేషన్ (ఏపీ ఏఎస్‌ఎల్‌పీఏ) ఆధ్వర్యంలో 'రీసెంట్ రీహాబిలిటేషన్ రీసెర్చ్' అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే సదస్సును శనివారం ఆయన ప్రారంభించారు. యువ ఆడియాలజిస్టులు వైద్య వృత్తితో పాటు సమాజ అవగాహన కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలన్నారు. నన్నయ వీసీ ఆచార్య కె. పద్మరాజు మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో చిన్నారులు, యువత అధికంగా సెల్‌ఫోన్‌కు బానిసలవుతున్నారన్నారు. దీనివల్ల మెదడులోని నరాలు తీవ్ర ఒత్తిడికి గురై అనేక రుగ్మతలకు దారి తీస్తున్నాయన్నారు. అంతేకాకుండా కుటుంబ సంబంధాలు కూడా దెబ్బతింటున్నాయన్నారు. ఇకనైనా తల్లిదండ్రులు తమ పిల్లలను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచడంలో శ్రద్ధ వహించాలని సూచించారు. ఇండియన్ స్పీచ్ అండ్ హియరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్‌పీ స్పీచ్ లాంగ్వేజ్ పేథాలజిస్టులు విద్యనభ్యసించడానికి ఆంధ్రప్రదేశ్‌లో ఒక కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో 300 మంది దాకా ఆడియాలజిస్టు అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పేథాలజిస్టులు ఉన్నారని, వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును సత్యనారాయణకు అందజేశారు. సదస్సు జరిగే ప్రాంతంలో హియరింగ్ మెషీన్లకు సంబంధించిన 14 కంపెనీల స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. రిసోర్స్‌పర్సన్లు డాక్టర్ ప్రకాష్‌బాబు, మినాక్షి, డాక్టర్ బి.శివప్రసాద్, ఎంపీ శ్రీకాంత్, డాక్టర్ యుగంధర్ రామకృష్ణ, సాయికోటి, అరివాప్రై నంబి, ఫణీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో భాగస్వాములవుదాం..



శ్రీకృష్ణపట్నంలో నా భూమి– నా దేశం ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తదితరులు

రాజానగరం: దేశాభివృద్ధిలో అంతా భాగస్వాములం అవుదామని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా శ్రీకృష్ణపట్నం జెడ్పీ హైస్కూల్‌లో శనివారం 'నా భూమి– నా దేశం' కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. బ్రిటిష్ బానిసత్వం నుంచి దేశానికి విముక్తి కలిగించడంలో ఎందరో మహనీయులు చేసిన పోరాటాలు, చేసిన ప్రాణ త్యాగాలను స్మరిస్తూ తీసుకోవాలన్నారు. అదే ఆ మహనీయులకు మనం అందించే ఘనమైన నివాళి అని అన్నారు. పుడమి తల్లిని కాపాడుకుంటూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుందామని ప్రతిజ్ఞ చేశారు. కోరుకొండ జెడ్పీటీసీ సభ్యుడు కర్రి నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దూలం పెద్ద, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు వేంకటాద్రి వెంకన్న, డి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పలుపురికి పరామర్శ

శ్రీకృష్ణపట్నంలో ఐటీఎల దేశాల వెంకట్రావు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రాజా పరామర్శించారు. అలాగే నూతాటి రత్నకుమారి కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా పథకంలో తక్షణ సాయంగా రూ. పది వేలను నామినీగా ఉన్న గూడాల రాజేశ్వరికి అందజేశారు.

కోవిడ్ అనంతర సమస్యలపై దృష్టి పెట్టాలి






సదస్సులో మాట్లాడుతున్న ఎంపీ భరత్‌రామ్, కోణిజేటి నారాయణరావు హెల్త్ వర్సిటీ వీసీ డాక్టర్ కరుణాకర్‌రెడ్డి



స్టాల్స్‌లో వైద్య పరికరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజానగరం: కోవిడ్ అనంతరం ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలపై కూడా దృష్టి పెట్టి, వైద్య సేవలు కొనసాగించాలని పల్మనాలజిస్టులను తెలంగాణలోని కోణిజేటి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ బి.కరుణాకర్‌రెడ్డి సూచించారు. ఏపీ స్టేట్ పల్మనాలజిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న ఏపీఎస్ఏసీఓఎన్–2023 సదస్సును రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ శనివారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ, క్షయ, ఎయిడ్స్ వంటి వ్యాధులు వేగంగా వ్యాపించిన సమయంలో కూడా కరోనా వ్యాప్తి సమయంలోను అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో పల్మనాలజిస్టులు ప్రాణాల్ని కాపాడారని అన్నారు. వైద్య సేవలు అవిశ్రాంతంగా అందించిన వైద్య సేవలు అనిర్వచనీయమైనవని అన్నారు. ఎంపీ భరత్ రామ్ మాట్లాడుతూ, కోవిడ్ సమయంలోను, అనంతరం పల్మనాలజిస్టులు అందిస్తున్న వైద్య సేవలు నిరుపమానమైనవని అన్నారు. వాతావరణ కాలుష్యనివారణకు మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని వైద్య విద్యార్థులకు సూచించారు. ఐదే స్ఫూర్తితో రాజకీయాల్లో పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించడానికి యువతతో పాటు వృత్తి నిపుణులు కూడా ముందుకు రావాలని కోరారు. సదస్సు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ గుడారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంపీని, రాజకీయాల్లో దురుక్కైన పాత్ర పోషించాలన్నారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొంటూ రోగులకు వెంట్రిలేటర్ సేవలు అందించడంలో పల్మనాలజిస్టులు చూపిన శ్రద్ధ అభినందనీయమని రాజానగరం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన ప్రారంభించారు. వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్న నేపథ్యంలో సామాన్యులపై ఆర్థిక భారం పడని విధంగా నూతనావిష్కరణలు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జీఎస్ఎల్ వైద్య కళాశాల చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు, అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రకుమార్, కార్యదర్శి డాక్టర్ సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ దినోత్సవం



నాయవరంలో విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేసిన ప్రిన్సిపల్ వీరేంద్రనాథ్

రాజానగరం: గ్రంథాలయ వ్యవస్థ వికాసానికి రంగనాథన్ విశేష కృషి చేశారని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు అన్నారు. యూనివర్సిటీ క్యాంపస్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సెంట్రల్ లైబ్రరీలో జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రంథాలయ సమన్వయకర్త డాక్టర్ పి.విజయనిర్మల మాట్లాడుతూ డాక్టర్ రంగనాథన్ ఆశయాలకు అనుగుణంగా గ్రంథాలయ సిబ్బంది సేవలు అందించాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ లైబ్రేరియన్ డాక్టర్ టి.సింహాచలం, ఫ్యాకల్టీ అసోసియేట్ డాక్టర్ సతీష్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే నామవరంలోని భారతీయ విద్యాపీఠంలో డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రంథాలయాల విశిష్టతను వివరించారు. పుస్తక సమీక్షలో విజేతలకు ప్రిన్సిపాల్ వీరేంద్రనాథ్ ప్రశంసాపత్రాలను అందజేశారు.

ప్రకృతి వ్యవసాయానికి రైతుల మొగ్గు



వనరుల కేంద్రంలో తయారుచేసిన వివిధ రకాల ద్రావణాలను రైతులకు అందజేస్తున్న సిబ్బంది

అనపర్తి: మండల పరిధిలో రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపిస్తున్నారని ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం రిసోర్స్ పర్సన్ జి.మంగారత్నం తెలిపారు. అనపర్తి శివారు సావరంలోని ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మంగారత్నం మాట్లాడారు. 2023 ఖరీఫ్ సీజన్ నుంచి మండలంలో ప్రకృతి వ్యవసాయం విస్తరిస్తుందన్నారు. మండలంలోని కొప్పవరంలో సుమారు 120 ఎకరాల్లో రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టారని చెప్పారు. తమ వనరుల కేంద్రం ద్వారా అందించే ఎస్ టు ఎస్ కిట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వనరుల కేంద్రంలో తయారు చేసిన వివిధ రకాల ద్రావణాలను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌డీపీ భవాని, ఐసీఆర్‌పీ జగదీష్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

ముక్తేశ్వరునికి లక్ష బిల్వార్చన



ముక్తేశ్వరస్వామి వారు

పెదపూడి: మండలంలోని సంపర గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీబాలాత్రిపుర సుందరీ సమేత పీక్షణ ముక్తేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా స్వామివారికి లక్ష బిల్వార్చన, పంచామృతాభిషేకాలు, హోమం నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు గంగధార్, విష్ణుశర్మ ఆధ్వర్యంలో స్వామికి విశేష పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇందలిల్లి హనుమంతరాయుడు, ఆలయ ఈవో సీహెచ్‌వీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక పారాయణ



సామూహిక హనుమాన్ చాలీసా పారాయణలో పాల్గొన్న భక్తులు

రాజానగరం: జాతీయ రహదారిని ఆనుకుని ఆదికవి నన్నయ యూనివర్సిటీకి సమీపంలో శ్రీగురు దత్త పాదుకా క్షేత్రంలో శనివారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ భక్తిశ్రద్ధలతో జరిగింది. రాజమహేంద్రవరానికి చెందిన ఎస్‌జీఎస్ భజనామృత సత్సంగం సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాజమహేంద్రవరం, రాజానగరం, చక్రద్వారబంధం, వెలుగుబంద, దివాన్ చెరువు, పాలచర్ల, శ్రీకృష్ణపట్నం, నరేంద్రపురం తదితర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పారాయణ చేశారు.

ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తుల ఆహ్వానం

బిక్కవోలు: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష(ఎన్ఎంఎంఎస్)కు వచ్చే నెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ సీహెచ్ సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని 2023–24 విద్యాసంవత్సరంలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్ష రాసేందుకు అర్హులన్నారు. జనరల్, బీసీ విద్యార్థులు రూ.100, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.50 పరీక్ష రుసుము చెల్లించాలన్నారు. డిసెంబర్ 3న నిర్వహించనున్న పరీక్షకు సంబంధించి పూర్తి వివరాలకు www.bse.ap.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చన్నారు.

సెర్ప్ సీఈఓను కలిసిన యానిమేటర్లు



గోకవరంలో సెర్ప్ సీఈఓ ఇంతియాజ్‌ను కలిసిన డ్వాక్రా యానిమేటర్లు

గోకవరం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తమ వేతనం రూ.3 నుంచి రూ.10 వేలకు పెంచి తమకు మరింత గౌరవం పెంచారని డ్వాక్రా యానిమేటర్లు ఆనందం వ్యక్తం చేశారు. శనివారం మండలానికి వచ్చిన సెర్ప్ సీఈఓ ఎండీ ఇంతియాజ్, స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ కేవీ నాంచారయ్యను ఏపీ బీయూఎస్ ప్రకారం యానిమేటర్ల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యానిమేటర్లు మాట్లాడుతూ వీవోఏలకు ఉద్యోగ భద్రత, అర్హత ఉన్న వారికి పదోన్నతులు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వినతి పత్రాలు సమర్పించినట్టు తెలిపారు. కార్యక్రమంలో కందికట్ల కనకరత్నకుమారి, అల్లాడి సౌందర్య జ్యూయల్, ఎం.దుర్గ, బి.మీరాబాయి, వసంత, కాళీవికాలక్ష్మి, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

375 మందికి వైద్య సేవలు



చినకొండేపూడిలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రాజా

సీతానగరం: చినకొండేపూడిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సీ డాక్టర్ ఎన్.రాజా ఆధ్వర్యంలో 375 మందికి వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మంచంపై ఉన్న రోగుల ఇళ్లకు వెళ్లి వైద్య సేవలు అందించారు. ఎంపీపీ స్కూలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య నియమాలను తెలియజేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరుణ, సూపర్‌వైజర్ సుధాకర్, ఏఎన్ఎం విశాల తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద షెడ్డు ప్రారంభం



ఆలయం వద్ద షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి దంపతులు

అనపర్తి: మండలంలోని పొలమూరు శివారు చినపొలమూరులో అభయ గణపతి, దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన షెడ్డును ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు గణపతి, దుర్గా అమ్మవారిని దర్శించిన ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం షెడ్డు నిర్మాణానికి ఆర్థిక సాయం చేసిన అనపర్తికి చెందిన చిర్ల వీరభద్రరెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, అనపర్తి, పొలమూరు సర్పంచ్‌లు వారా కుమారి, గుడాల ధనలక్ష్మి వెంకట్రావు, ఎంపీటీసీలు అంసూరి పద్మావతి, సత్తి కనకారెడ్డి, జెడ్పీ మాజీ ప్రతిపక్ష నాయకుడు సత్తి రామారెడ్డి, సేవలేల్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ ఎంతో కీలకం

రాజానగరం: జీవితంలో ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలంటే విద్యార్థి దశ ఎంతో కీలకమైందని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. స్థానిక దివ్య కళాశాలలో శనివారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రణాళిక బద్ధమైన విద్య ప్రగతికి బాట వేస్తుందన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు.

'జీఆర్ఎం' సేవలు విస్తృతం



పాలచర్ల శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

రాజానగరం: ఆపదలో ఉన్నవారికి జక్కంపూడి రామ్మోహన్‌రావు ఫౌండేషన్ ద్వారా సేవలు విస్తృతం చేశామని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి అన్నారు. దివాన్‌చెరువు, పాలచర్ల, లాలాచెరువు హౌసింగ్ కాలనీలలో జీఆర్ఎం ఫౌండేషన్ ద్వారా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సతీమణి డాక్టర్ రాజశ్రీ పర్యవేక్షణలో శనివారం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. జీఎస్ఎల్ వైద్య కళాశాల, దంత వైద్య కళాశాలల సహకారంతో నిర్వహించిన ఈ శిబిరాలలో సుమారు 250 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కరోనా కష్టకాలంలోనూ జీఆర్ఎం ఫౌండేషన్ ద్వారా వైద్య సేవలు అందించామని డాక్టర్ రాజశ్రీ తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తామన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు గంగిశెట్టి సోమేశ్వరరావు, బోయిడి సుబ్రహ్మణ్యం, వైద్య సిబ్బంది, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ ఎగ్జామ్‌లో ప్రతిభ



కోటి శివ

సీతానగరం: కాపీయస్ట్ మెయిన్స్ స్కిల్ ఎగ్జామ్‌లో చినకొండేపూడికి చెందిన కోటి శివ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రథమంగా నిలిచాడు. దీంతో అతను న్యాయ వ్యవస్థలో కాపీయస్ట్ ఉద్యోగానికి అర్హత సాధించాడు. శివను స్థానికులు అభినందించారు.

సిబ్బందికి దుస్తుల పంపిణీ

బిక్కవోలు: మండలంలోని కొంకుదురులో సచివాలయ, పంచాయతీ, సొసైటీ, రెవెన్యూ సిబ్బందితో పాటు వలంటీర్లకు సర్పంచ్ సత్తి వీరమణి, సొసైటీ అధ్యక్షుడు సత్తి నాగిరెడ్డి రాజా ఆదివారం వేడుకలను పురస్కరించుకుని శనివారం దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొంకుదురు పీడీ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు లంకా గల అప్పారెడ్డి పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

సీతానగరం: కాటవరం శివారులో పేకాటాడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశామని ఎస్సై కె.దిరంజీవి శనివారం తెలిపారు. వారి నుంచి రూ.1,020 స్వాధీనం చేసుకున్నామని, నిందితులను కోర్టులో హాజరుపర్చుతామని అన్నారు.

వ్యక్తికి రిమాండ్

సీతానగరం: పురుషోత్తపట్నం పంచాయతీ పరిధి రామచంద్రపురంలో సారా విక్రయిస్తున్న చెల్లెర్లి సతీష్‌కు కోర్టు రిమాండ్ విధించిందని ఎస్సై కె.చిరంజీవి శనివారం తెలిపారు. సారా అమ్ముతున్న సతీష్‌ను శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించిందన్నారు.

ఆరుగురి అరెస్ట్

రంగంపేట: గంజాయి తరలిస్తున్న ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక ఎస్సై బి.రామకృష్ణ కథనం ప్రకారం.. రాజమహేంద్రవరం తూర్పు మండలం డీఎస్పీ ఎం.కిషోర్‌కుమార్ ఆదేశాల మేరకు.. అనపర్తి సీఐ వి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో రంగంపేట – వడిశలేరు గ్రామాల మధ్య ఏడీబీ రోడ్డులో ముకుందవరం వెళ్లే దారిలో పోలీసులు శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో పెద్దాపురం వైపు నుంచి రాజానగరం వైపు వెళ్తున్న ఆటోలో 23.100 కేజీల గంజాయి పట్టుబడింది. దీనిని తరలిస్తున్న రాజమహేంద్రవరానికి చెందిన మీసాల మదన్‌కుమార్, మీసాల లక్ష్మణరావు, కొండాద భానుతేజ, బండి ప్రదీప్‌రాజ్, మండాల ప్రదీప్‌కుమార్, నల్ల సాయిలను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో మదన్‌కుమార్‌పై గతంలో రాజమహేంద్రవరంలోని పోలీస్ స్టేషన్లలో పలు కేసులున్నాయి. గంజాయి అక్రమ రవాణా కేసులో గతంలో జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చాడు. మరో నిందితుడు లక్ష్మణసాయిపై నాలుగు చోరీ కేసులు, ఒక కొట్లాట కేసు ఉన్నాయి. భానుతేజపై కూడా గంజాయి కేసు ఉంది.